క్లుప్తంగా

పూలే ఆశయ సాధనకు కృషి



అచ్యుతాపురంలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

అచ్యుతాపురం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే గొప్పతనం, సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, దేశంశెట్టి శంకర్‌రావు, కూండ్రపు వెంకునాయుడు, మోటూరు సంజీవి, గొర్లె నూకరాజు, చేకూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మత్స్యనారాయణ స్వామికి పూజలు



స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

రాంబిల్లి : మత్స్య నారాయణస్వామి జయంతి సందర్భంగా వాడనర్సాపురం గ్రామంలో గురువారం భక్తిశ్రద్ధలతో మత్స్య నారాయణస్వామికి పూజలు చేశారు. ఈ పూజల్లో మాజీ సర్పంచ్ ఎర్రయ్య, మత్స్యకార నాయకులు పైడిరాజు, నూకరాజు, రామారావు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ విభీషణరావు

ఎస్.రాయవరం : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా అడ్డురోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై గురువారం వాహన తనిఖీలు చేసినట్టు ఎస్‌ఐ విభీషణరావు తెలిపారు. ఎన్నికల వేళ అనుమతులు లేని నగదు, ఇతర సామాగ్రి తరలించరాదని, ఇకపై నిత్యం అన్ని ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్‌ఐ తెలిపారు. మండలంలో పలు రోడ్ల కూడలిలో టోల్ గేటు కూడా ఏర్పాటు చేసి తనిఖీలు చేపడతామన్నారు.

వైభవంగా రామాలయ వార్షికోత్సవం



వార్షికోత్సవ పూజలందుకున్న పట్టాభిరాముడు

ఎస్.రాయవరం : కొత్తపోలవరం గ్రామంలో సీతారామాలయం ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నాయకులు, గ్రామస్తుల విరాళాలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. పాలరాతి పట్టాభిరాముని విగ్రహాలకు గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గోవిందరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీ లోవలక్ష్మి, మాజీ ఎంపీపీ శారదాకుమారి, సర్పంచ్ శ్రీనుబాబు అన్న సమారాధనలో పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



గోకివాడలో చలివేంద్రం

రాంబిల్లి : గోకివాడ గ్రామంలో గురువారం చలివేంద్రం కార్యక్రమాన్ని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారపురెడ్డి నాగేశ్వరరావు ప్రారంభించారు. నందవరపు చెల్లయ్యమ్మ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

హోటళ్లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

మునగపాక : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హోటల్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ పి.ప్రసాదరావు కోరారు. గురువారం మండలంలోని హోటళ్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎవరైనా హోటల్‌లో మద్యం విక్రయించినట్టు తెలిస్తే చర్యలు తప్పవన్నారు.



నక్కపల్లి : ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటున్న దృశ్యం



మునగపాకలో ప్రార్థనలు



నక్కపల్లి : బోదిగల్లం దర్గా వద్ద ప్రార్థనలు

భక్తి శ్రద్ధలతో పవిత్ర రంజాన్ వేడుకలు

యలమంచిలి : ముస్లింలు పవిత్రంగా భావించే మాసం రంజాన్ నెల రోజులు పాటు కఠిన ఉపవాస దీక్షలతో పాటు ఐదు ముఖ్యవిధులు నిర్వహించి భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా రంజాన్ వేడుక నిర్వహించారు. యలమంచిలి జామియా మసీదులో రెహమత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు జరిగాయి. గురువారం సాయంత్రం చంద్రుడిని చూసి ఈదుల్ ఫితర్ రంజాన్ పండగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఐక్యత, త్యాగాలకు ప్రతీకగా పవిత్ర రంజాన్ పండగ నిలుస్తుందని అన్నారు. పవిత్ర రంజాన్ నెల రోజులు కలిమా చదవడం, ఐదుపూటల నమాజు చేయటం కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం, సంపాదించిన దానిలో కొంత భాగం దానం చేయడం(జకాత్)హజ్ యాత్ర చేయడం, వంటి విధులు నిర్వహించిన వారికి అల్లా కరుణించి ఈతి బాధలు నుంచి విముక్తి కలిగిస్తారు. ఖురాన్ ప్రకారం వెయ్యిరాత్రుల కంటే పుణ్యప్రదమైన అతి పవిత్ర మైన రాత్రి లైలతుల్‌ఖద్ర్ రంజాన్ మాసంలో వస్తుంది. నెల రోజుల పాటు చదివిన ఖురాన్ చివరి అంకాన్ని గురువారంతో ముగించారు. జమాత్ సోదరులకు అస్సలామ్ అలైకుమ్ అంటూ ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో యలమంచిలి రహమత్ యూత్ కమిటీ జామియా మస్జిద్ సభ్యులందరూ పాల్గొన్నారు. యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో ముస్లింలు మసీదు వద్ద పవిత్ర రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గా వద్ద నమాజులు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న ముస్లింలు

నక్కపల్లి: రంజాన్ పండగను ముస్లింలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. మండలంలో పెద బోదిగల్లం, చినబోదిగల్లం అప్పల పాయకరావుపేట, పెద దొడ్డిగల్లు, రామకృష్ణాపురం తదితర గ్రామాలకు చెందిన ముస్లింలంతా తమ స్వగ్రామాల నుంచి బోదిగల్లం వద్ద ఉన్న దర్గా వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక నమాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

మునగపాక : మండల వ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మునగపాకలోని రాహుల్‌గాంధీ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పిల్లలు,పెద్దలు ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

కోటవురట్ల : రంజాన్ వేడుకల సందర్భంగా మండలంలో మసీదుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ముస్లిం కాలనీ, మెయిన్‌రోడ్డులోని మసీదులలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముస్లిం వీధిలోని గౌస్ పాక్ నిషాని నుంచి తక్‌బీర్ చదువుకుంటూ ఈద్‌గా చేరుకున్నారు. హఫీజ్ అజ్మత్ రజా నేతృత్వంలో ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ చేశారు. నమాజ్ అనంతరం ఖద్బను చదివి అల్లాహ్‌ను ప్రార్థించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

పాయకరావుపేట : పట్టణంలో గురువారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులను మాజీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా కలిసి రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాధి రాజు, లావేటి సన్యాసిరావు, తుమ్మలపల్లి సతీష్, దాడి సురేష్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కాధా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎస్.రాయవరం : చెల్లాపురం రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పీఆర్‌టీయూ నాయకులు

ఎస్.రాయవరం : మండలంలో ముస్లిం గ్రామాలు చెల్లాపురం , సీతారాంపురం గ్రామాల్లో రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చెల్లాపురంలో దర్గా వద్ద ప్రత్యేక నమాజ్‌లు చేసి ఒకచోటు కలుసుకున్న ముస్లింలు ఈద్‌ముబారక్ చెప్పుకున్నారు. ఈ వేడుకల్లో పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నమాజ్ నిర్వహించారు.



కోటవురట్లలో ఈద్ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న ముస్లిం సోదరులు



కోటవురట్లలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



పాయకరావుపేట : ముస్లింలకు ఈద్ ముబారక్ తెలుపుతున్న నాయకులు

టీడీపీకి మాజీ ఎంపీటీసీ గుడ్‌బై

వైఎస్సార్‌సీపీలో చేరిక

నక్కపల్లి : మత్స్యకార నాయకుడు,తెలుగుదేశం పార్టీకి చెందిన రాజయ్యపేట మాజీ ఎంపీటీసీ పిక్కి తాతీలు, టీడీపీ యువ నాయకుడు పిక్కి కోటి తదితరులు గురువారం తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి సమక్షంలో వీరు వైఎస్సార్‌సీపీలో చేరారు. కండువాలు కప్పి వీరిని రామకృష్ణ పార్టీ లోకి ఆహ్వానించారు. రాజయ్యపేటలో టీడీపీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ పటిష్టతకు తాతీలు, తదితరులు ఎంతో కృషి చేశారు. పార్టీ అధినేత అనుసరిస్తున్న రెండు నాల్కల ధోరణి, పార్టీ విధానాల వల్ల ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నాయని, అధికారంలోకి రావడమే లక్ష్యంగా రోజుకొక మాట పూటకొక వాగ్దానాన్ని చేస్తున్న చంద్రబాబు పట్ల ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోందని వారు అభిప్రాయపడ్డారు. తమ అనుచరులతోపాటు, ఇంకా వందలాది మంది త్వరలో టీడీపీకి గుడ్‌బై చెప్పనున్నారన్నారు. మత్స్యకారులకు వైఎస్సార్‌సీపీ తగిన గుర్తింపు ఇచ్చిందని రామకృష్ణ, కాసులమ్మలు అన్నారు. ఎంపీటీసీలు గొర్ల గోవిందు, బచ్చలరాజు, సర్పంచ్‌లు సురేష్‌వర్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు పాల్గొన్నారు.



మాజీ ఎంపీటీసీ తాతీలును కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీసం, శీరం, కాసులమ్మ తదితరులు

సమన్వయంతో పనిచేయాలి

అనంతరం నాయకులు పెదతీనార్లలతో స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. త్వరలో మత్స్యకార గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని, అందరూ సమన్వయంతో పనిచేసి ప్రచారాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అభ్యర్థి కంబాల జోగులును అఖండ మెజార్టీతో గెలించాలన్నారు. అప్పలరాజు అనే వ్యక్తి సమన్వయకమిటీకి నాయకత్వం వహించేలా స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులంతా ఆమోదం తెలిపారు.

ఐదేళ్లలో జరిగిన సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి..

కోటవురట్ల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన సంక్షేమానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణే తార్కాణమని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని రామచంద్రపాలెం, సన్యాసిరాజుపాలెం, బి.కె.పల్లి, జల్లూరు గ్రామాలలో ఆయన గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అడుగడుగునా మహిళలు హారతులిచ్చి వైఎస్సార్‌సీపీపై ఉన్న అభిమానాన్ని వ్యక్త పరిచారు. జగనన్న తమకు చేసిన మేలును ఎన్నటికీ మర్చిపోమంటూ ఎమ్మెల్యే అభ్యర్థి జోగులుకు హారతులు, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి. సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు మహిళల కోలాటంతో జతకట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని వర్గాల వారికి ఆసరాగా నిలిచారని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వారికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారని ఎమ్మెల్యే జోగులు గుర్తు చేశారు. ప్రతిపక్షాల అనైతిక కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల ఊసరవెల్లి బుద్ధిని ప్రజలు గమనించాలన్నారు. వలంటీర్లపై విషం కక్కిన చంద్రబాబు ఇపుడు ఎన్నికల సమయంలో కపట ప్రేమ చూపించి మాయ చేయాలని చూస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా సీట్లు ఇచ్చారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చారని గుర్తు చేశారు. మళ్లీ ఇదే సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీగా బూడి ముత్యాల నాయుడును గెలిపించాలని అభ్యర్థించారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదలకు, కార్పొరేట్ పెద్దల మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే పేదలు విజయం సాధించినట్టే అన్నారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా జోన్ 1 ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, ఎంపీటీసీ రాంబాబు, రెండో వైస్ ఎంపీపీ చుక్కా సుజాత, సర్పంచ్‌లు శివకుమార్, పరదేశమ్మ, అప్పారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు శింగంపల్లి కిషోర్, పెట్ల వెంకటరమణ, కన్నబాబు, మహేష్, రొంగల వెంకటరమణ, లోకవరపు బాబులు, పారుపల్లి శ్రీనివాసరావు, చిటికెల విజయకుమార్, గొర్లె నానిబాబు, కొరుప్రోలు రమణ, అల్లు కిశోర్ పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు

పార్టీని గెలిపించడమే లక్ష్యం కావాలి

రాంబిల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. గురువారం రాజుకోడూరు జనసేన పార్టీకి చెందిన నకరబోయిన రామకృష్ణ వైఎస్సార్‌సీపీలో చేరారు. కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ముత్యాలనాయుడును గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), వైఎస్సార్‌సీపీ నాయకులు రావి చిరంజీవి, తుంపాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కన్నబాబు

వైఎస్సార్‌సీపీలో చేరిక

అచ్యుతాపురం : మండలంలోని మల్లవరం పంచాయితీ శివారు నరేంద్రపురానికి చెందిన రెండు కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్‌సీపీలోకి గురువారం చేరారు. ధూళి శివ, ధూళి నరేంద్రలకు చెందిన కుటుంబీకులు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు.

14న మునగపాకకు సుబ్బారెడ్డి రాక

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పేర్కొన్నారు. మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 14న మునగపాకలో నిర్వహించనున్న సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి హాజరవుతారన్నారు. అనకాపల్లి ఎంపీ, యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, యూవీ రమణమూర్తిరాజులు హాజరయ్యే కార్యక్రమాన్ని పార్టీ నేతలు విజయవంతం చేయాలన్నారు.

- సమావేశాన్ని విజయవంతం చేయాలి
- వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

జగనన్నపైనే ప్రజల నమ్మకం

- వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ రాజ్యం
- రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ విస్తృత ప్రచారం

పాయకరావుపేట : మే 13 న జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ విజయానికి ఓటర్లు సహకరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రచారం చేపట్టారు. పట్టణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రచారం సాగించారు. పట్టణంలో మెయిన్ రోడ్డు, చినపిర్ల వంజా, కృష్ణ వీధి గల వ్యాపారులను, వర్తకులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల్లో వున్న కూడా సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు.అందరూ ఆరోగ్యంగా వుండాలన్న సంకల్పంతో జగనన్న ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా సరే ప్రజలకు వైఎస్సార్‌సీపీ పైనే నమ్మకం ఉందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని బ్రోచర్స్‌ను పంపిణీ చేసి ప్రచారం సాగించారు. ఈ ప్రచారంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బాబూరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు డి.నానాజీ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు కాధా రామకృష్ణ, పంచాయితీ వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాధి రాజు, కొప్పిశెట్టి మోహన్, జగతా శ్రీను పాల్గొన్నారు.



పాయకరావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, నాయకులు

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

పాయకరావుపేట : మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మరలా జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా గెలిపించుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలో చాకలిపేట, శెట్టిబలిజ పేట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగుల్ని, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును గెలిపించాలన్నారు. యథాప్రకారం సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా ప్రజలు వైఎస్సార్‌సీపీకే పట్టం గట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మాటలను నమ్మవద్దన్నారు. వృద్ధులకు పింఛన్లు, విద్యార్థులకు అమ్మ ఒడి, ఈబీసీ నేస్తం, చేతి వృత్తుల వారికి ఆసరా పథకం, చేయూత, డ్వాక్రా మహిళలకు రుణాలు తదితర పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ ఎసీస సెల్ కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, పార్టీ సేనాదళ్ కార్యదర్శి కొప్పిశెట్టి మోహన్, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ దోమాడ సుందరావు, పంచాయతీ వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాది రాజు, జగతా శ్రీనివాస్, నాయకులు నెలపర్తి నాగరాజు, కేశనకుర్తి సత్తిబాబు, మాజీ వార్డు సభ్యులు దాడి తాతారావు, కొశిరెడ్డి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు డి.నానాజీ పాల్గొన్నారు.

జగనే మా నమ్మకం

ఎస్.రాయవరం: ప్రతి మహిళ సీఎం జగన్ అంటే మా నమ్మకం... అని చెబుతూ మరలా మేం జగన్‌బాబునే గెలుపించుకుంటామని అంటున్నారని మాజీ ఎంపీపీ, మండల మహిళా నాయకులు బొలిశెట్టి శారదాకుమారి అన్నారు. గోకులపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ‘ఒకటి కాదు, రెండు కాదు జగనన్న ప్రవేశ పెట్టిన అనేక పథకాల్లో మేమంతా లబ్ది పొందాం.. కష్టకాలంలో వచ్చిన సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి..గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నడూ ఎటువంటి లబ్ధి పొందలేదు... వచ్చే ఎన్నికల్లో మేమంతా వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్‌బాబుని సీఎం చేసుకుంటాము...’ అంటూ జనం ముక్తకంఠంతో తమ అభిప్రాయం వెలిబుచ్చారు. దీంతో నాయకులు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలను కలిసి జగనన్న సంక్షేమ కార్యక్రమాలు చెప్పి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు అద్దేపల్లి నూకునాయుడు, బాబురావు, బొజ్జన్న, నాగంబోయిన శ్రీనివాసరావు, సమ్మింగి ప్రసాద్, అప్పారావు, బాదనపల్లి కృష్ణ, నూకరాజు, మత్తి సత్యానారాయణ పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలో కొత్తపట్నం, వాడనర్సాపురం, పంచదార్ల, మామిడివాడ గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ జి.శిరీష‌శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కన్నబాబు, ఎంపీగా ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. మామిడివాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు నెట్టెం సత్యనారాయణ, కరెడ్ల నాగరాజు, రాఘవేంద్ర ప్రచారం నిర్వహించారు.

మునగపాక: బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, రమణమూర్తిరాజులను గెలిపించాలని కోరుతూ గురువారం రాత్రి మునగపాకలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, వైఎస్సార్‌సీపీ నేతలు కాశీబాబు, పిల్లి అప్పారావు, ఎం.ఎం.నాయుడు, కన్నారావు, బొడ్డేడ మహేష్, జగన్నాథరావు, జగ్గు, ఆడారి సంతోష్‌కుమార్ ప్రచారంలో పాల్గొన్నారు.



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఉపాధి కూలీలను కలిసి ప్రచారం నిర్వహిస్తున్న మండల మహిళానాయకులు బొలిశెట్టి శారదాకుమారి



కొత్తపట్నంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతలు



ఎన్నికల ప్రచారం సాగిస్తున్న నాయకులు

పూలే ఆశయ సాధనకు పాటుపడాలి



జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక : సామాజిక సంఘ సంస్కర్త జ్యోతీరావ్ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మునగపాకలో బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో గురువారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ రాజాన బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, టెక్కలి కొండలరావు, మునగపాక, అరబుపాలెం సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.